సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేసిన సభ్యులు

హఫీజ్‌పేట్ : ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా శేరిలింగంపల్లి మండల ఆర్య వైశ్య సంఘం సభ్యులు గురువారం మియాపూర్ పాత పోలీస్‌స్టేషన్ రోడ్డులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం శేరిలింగంపల్లి మండల అధ్యక్షులు ధారా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పబ్బ మల్లేష్, ట్రెజరర్ భాస్కర్, మాజీ వైస్ ప్రెసిడెంట్ గోలి హనుమంత్ రాజు, ప్రభాకర్, వెంకట్, శ్రీనివాస్, ప్రవీణ్, సభ్యులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద సౌకర్యాలు కల్పించాలని వినతి



జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న ముస్లింలు

హఫీజ్‌పేట్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్ ఈద్గా వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలని గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జదగీశ్వర్‌గౌడ్‌ను పలువురు ముస్లింలు కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని ఈద్గాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జామ్ ఈ మస్జీద్ ఈ నూర్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్, ఎండీ హనీఫ్, మునాఫ్ ఖాన్, రెహ్మాన్, సద్దాం, రషీద్, లుక్మం, మియన్, ఇబ్రహీం, లాయిక్, ఉస్మాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి: లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపల్లి విలేజ్‌లో 90శాతం రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేశామన్నారు. అనంతరం బస్తీ దవాఖానాలోకి వెళ్ళి అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవల గురించి వారితో మాట్లాడారు. అనంతరం లింగంపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు రవియాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును నాగేందర్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంచందర్‌యాదవ్, అశోక్, అజీమ్, సుభాష్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల ఆత్మీయ సమావేశం



మియాపూర్: మియాపూర్‌లోని సత్యలక్ష్మీనగర్ కాలనీలో పాస్టర్ వందన ఆధ్వర్యంలో గురువారం పాస్టర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు వీరేందర్‌గౌడ్, శేరిలింగంపల్లి కో - ఆర్డినేటర్ రఘునందన్‌రెడ్డి, నల్లా సంజీవరెడ్డి, షరీఫ్, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



హఫీజ్‌పేట్ : మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని వికారాబాద్ జిల్లా చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 150 మంది మహిళలకు ఆమె కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ రఘునందన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ, సంయుక్త కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు దినేష్ రాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, యాదయ్య గౌడ్, మహిళలు పార్వతి, అనిత, తన్వీర్, శిరీష, కవిత తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన భూమిని తిరిగి అప్పగించాలి'

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో తమకు కేటాయించిన 189.11 ఎకరాల భూమిని 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అక్రమంగా వెనక్కి తీసుకుందని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో తిరిగి తమ భూమిని అప్పగించాలని తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మహిళా వింగ్ చైర్మన్ జి.సూర్యకళ, కోచైర్మన్ ఝాన్సీరాణి, కన్వీనర్ ఝాన్సీలక్ష్మీబాయి డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జంట నగరాల్లోని హెచ్‌ఓడీలలో పని చేసే నాలుగు ప్రధాన ఉద్యోగ సంఘాలలో సభ్యులుగా ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో భూమిని కేటాయిస్తూ జీఓ నంబర్ 589 రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా జారీ చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కోకన్వీనర్ శ్రీదేవి, ఎం.సంపూర్ణ, రాజేశ్వరమ్మ, వై.రాజేశ్వరి, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

నిఫ్ట్‌లో హస్తకళా ఉత్సవ్ -2024

- మూడు రోజుల పాటు కొనసాగనున్న ప్రదర్శన
- ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు
- చేనేత ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన





మాదాపూర్: దేశం నలుమూలల నుంచి చేనేత హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని నిఫ్ట్‌లో హస్తకళా ఉత్సవ్ 2024 పేరిట ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో వెదురు, వెండి వస్తువులు, కాటన్, పట్టు చీరలు, గృహాలంకరణ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈనెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రదర్శనలో భారతదేశంలోని వివిధ క్రాఫ్ట్ క్లస్టర్‌ల నుంచి దాదాపు 40 మంది హస్త కళాకారులు పాల్గొన్నారు.



- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.
- మూడు రోజుల పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.
- 15వ తేదీ సాయంత్రం ఫ్యాషన్ షోలో మోడల్స్ చేనేత వస్త్రాలు ధరించి వాక్ చేయనున్నారు
- సాంప్రదాయ నృత్యాలు, స్ఫూర్తిదాయక నాటక ప్రదర్శనలు, మాయా మ్యూజికల్స్
- గిరిజనుల ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నాయి
- డ్రెస్ బోర్డర్స్, గిఫ్ట్ పౌచ్‌లు, సెల్‌ఫోన్ కవర్స్, బ్లౌస్ పీసెస్ అందుబాటులో ఉన్నాయి.
- గవ్వలు, అద్దాలు, పూసలతో చీరల బోర్డర్‌లు తయారు చేసి ఇస్తున్నారు.
- వెదురు, నీమ్, దేవగిరి చెక్కతో తయారు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చెక్కతో తయారు చేసిన ప్లేట్‌లు, గ్లాసులు, మగ్గులు, పెన్నులు ఉన్నాయి.
- కళాకారులు వెండితో ఫిలిగ్రి వర్క్ చేస్తు ఆకట్టుకుంటున్నారు. ఎక్కువగా గిఫ్ట్ వస్తువులను ఆర్డర్‌ని బట్టి ఉత్పత్తులను తయారు చేసి అందిస్తున్నారు.









ప్రత్యేకత కనపడుతోంది



ధర ఎక్కువగా ఉన్నప్పటికి మన్నిక బాగుంది. చేనేత, హస్తకళా ఉత్పత్తులపై అందరికీ అవగాహన కల్పించాలి. వాటి గొప్పతనాన్ని వివరించాలి. నగరవాసులలో చాలా మార్పు వచ్చింది. చేనేత దుస్తులను విరివిగా వాడుతున్నారు. - రోజా, సందర్శకురాలు

కళాకారులకు మార్కెట్‌పై అవగాహన అవసరం



మార్కెట్‌లో పోటీ పెరుగుతుంది. కళాకారులు అందమైన వస్తువులను తయారు చేస్తున్నారే కాని వాటిని నగరాలలో అమ్మకాలు చేయాలంటే కష్టంగా మారింది. అలాంటి వారికి మార్కెట్‌పై అవగాహన కల్పించి ఏ విధంగా అమ్మకాలు చేయాలో వివరిస్తున్నాము. ఉడ్ ,ఐరన్, వెదురు, రాాగితో తయారు చేసిన ఉత్పత్తులు, కాటన్, పట్టు చీరలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులకు అవగాహన కలుగుతుంది.

-ప్రొ.శివానంద్‌శర్మ, కో ఆర్డినేటర్

స్వయంపాలన దినోత్సవం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని నల్తూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాఠశాల హెచ్‌ఎంగా తరుణ్, ఎంఈఓగా గౌతమ్‌లతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం సంజీవరెడ్డి బహుమతులను అందించారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం

ఆల్విన్‌కాలనీ: రామ్‌దేవ్‌రావు ఆసుపత్రిలో గురువారం డాక్టర్ కమలాకర్ ఆధ్వర్యంలో వైద్యులు, రోగులు, సిబ్బందితో కలిసి ప్రపంచ కిడ్నీ దినోత్సవంను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గైనిక్ హెడ్ డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ కిడ్నీ రోగులు ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే సమస్యలు రావని తెలిపారు. డైటీషియన్ అఖిల మాట్లాడుతూ కిడ్నీ రోగులు ఎటువంటి డైట్ తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో అఖిల, శోభ, వైద్యులు రంగనాథ్, లావణ్య, రాఘవేంద్ర, ఎబెల్, కృష్ణ, స్వప్న పాల్గొన్నారు.

అభినందనలు



సాయికౌశిక్‌ను శాలువాతో సన్మానించిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి: కజకిస్తాన్‌లో నిర్వహించిన ప్రపంచ ఓపెన్ ఏషియన్ పవర్ లిఫ్టింగ్ అండర్-19 విభాగంలో బంగారు పతకం సాధించిన సాయి కౌశిక్‌ను కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ గురువారం అభినందించారు. పాపిరెడ్డి కాలనీకి చెందిన సాయి కౌశిక్ దేశం తరపున బంగారు పతకం సాధించి ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు.

ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ఎమ్మెల్యే గాంధీ



ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో మురుగునీటి మళ్లింపు పైపులైన్ పనులను గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు కలుషితం కాకుండా చేపడుతున్న డ్రైనేజీ వ్యవస్థ, మురుగు మళ్లింపు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. చుట్టు పక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గుర్రపు డెక్క వల్ల దోమలు పెరగటం వల్ల స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ ఇబ్బందులను పరిష్కరించటానికి చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

పటాన్‌చెరు: ప్రశ్నించేతత్వం అలవర్చుకున్నప్పుడే ప్రతి మనిషి సంపూర్ణ వినియోగదారుడు అవుతాడని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యులు విజయ్‌కుమార్ అన్నారు.గురువారం పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కన్జ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వినియోగదారి హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషన్ సభ్యులు విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. హక్కులు, బాధ్యతలు నాణానికి రెండు వైపులా ఉంటాయని, బాధ్యతలను నిర్వర్తించే వాడే హక్కులను పొందగలుగుతాడని వివరించారు. అనంతరం ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది డాక్టర్ కూన వేణు మాట్లాడుతూ... మోసపూరిత వ్యాపార ప్రకటనలు,అంతర్జాలంలో ఉండే బెట్టింగ్ యాప్స్ వంటి వాటిపై అవగాహన కల్పించారు.విశిష్ఠ అతిథిగా పాల్గొన్న వంశీప్రియ రెడ్డి అక్షరాస్యత ఉన్న, సమయాభావం వలన వినియోగదారుడు తన హక్కులను పరిరక్షించుకోలేకపోతున్నారన్నారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కార్యక్రమ నిర్వాహకుడు వీరేందర్ వినియోగదారి చట్టంలోని నూతన పోకడలను, ఇతర చట్టాలతో పోల్చినప్పుడు ఈ చట్టం ఎలా మెరుగైనదో విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ అల్లం రెడ్డి, రాజిరెడ్డి, రవీందర్, జానయ్య, స్వప్న, నాగరత్నం, శ్రీహరి, మరియు జానారెడ్డి పాల్గొన్నారు.

వాహనం అందజేత



సీటీ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్లు కలిసి ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్‌కు తాళం అందజేశారు.

మియాపూర్ : మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘం ఆశ్రమ విద్యార్థుల కోసం ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సికింద్రాబాద్ డివిజన్, ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ దాతల ఆధ్వర్యంలో 13 సీట్ల వాహనాన్ని అందజేశారు. జోనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఆర్ఎం మార్కెటింగ్ రామయ్య, ఎస్‌డీఎం మధుసూదన్, ఆర్ఎం

విరాళం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణానికి హత్నూర మండలంలోని ఎల్లమ్మగూడకు చెందిన రవీందర్ దంపతులు గురువారం రూ.2.51లక్షలను అందించారు. నిర్వాహకులు రవీందర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

జ్ఞాన మందిర నిర్మాణానికి ..

జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జ్ఞానమందిర నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్‌గౌడ్ రూ.45వేలు అందించారు.

బైక్‌లు ఢీ.. యువకుడు మృతి



మృతి చెందిన అఖిలేష్

హఫీజ్‌పేట్ : ఎదురుగా వచ్చిన బైక్‌ను ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గోపినగర్‌కు చెందిన దుర్గేష్ పెయింటర్. ఇతనికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు అఖిలేష్ (19) ఇంటర్ చదువుతున్నాడు. అఖిలేష్ గురువారం తెల్లవారుజామున 12.30 గంటలకు హోండా యాక్టివాపై తన ఇద్దరు స్నేహితులతో కలిసి తెల్లాపూర్ నుంచి లింగంపల్లికి వస్తుండగా ఎంఐజీ రోడ్డులో ఉన్న సాయిబాబా దేవాలయం వద్ద న్యూ ఎంఐజీకి చెందిన కీర్తి శేఖర్ బైక్‌ను అఖిలేష్ వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో అఖిలేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

'పోతన భాగవతం-అలంకార శిల్పం' ఆవిష్కరణ



పోతన భాగవతం-అలంకార శిల్పం పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆచార్య పిల్లలమర్రి రాములు, ఇతర తెలుగు ఆచార్యులు

రాయదుర్గం: అలంకారశాస్త్రంపై పరిమితంగా పరిశోధనలు జరుగుతున్నాయని హెచ్‌సీయూ ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు. ఈ కాలంలో పోతన రాసిన మహా భాగవతంలో అలంకార శిల్పం గురించి పరిశోధన చేయడం ఎంతో విశేషంగా ఆయన అభివర్ణించారు. గురువారం గచ్చిబౌలిలోని హెచ్‌సీయులోని తెలుగుశాఖ కార్యాలయంలో పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ గొట్టే శ్రీనివాస్‌రావు తన పరిశోధనా గ్రంథం 'పోతన భాగవతం-అలంకారశిల్పం'ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిల్లల మర్రి రాములు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనా అంశం ఎంపికలో పలు జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో వాటి ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహా కావ్యమైన ఆంధ్ర మహా భాగవతంపై పరిశోధన చేయడం ఒక విశేషమన్నారు. అయితే దానిలోని అలంకారాలపై సమగ్రంగా అధ్యయనం చేయడం అత్యంత ప్రశంసనీయమన్నారు. ఆచార్య పిల్లలమర్రి రాములు వద్ద ఇప్పటి వరకు 30 మంది పీహెచ్‌డీలు, 40 మంది ఎంఫిల్ పరిశోధనలు జరిగినప్పటికీ ఇదే ప్రచురితమైన తొలి పీహెచ్‌డీ గ్రంథం కావడం మరో విశేషమన్నారు. గ్రంథ రచయిత డాక్టర్ గొట్టే శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను చదువుకొని పరిశోధన చేసిన తెలుగుశాఖలోనే తన గ్రంథం ఆవిష్కరణ కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు గోనానాయక్, పమ్మి పవనకుమార్, డి విజయలక్ష్మీ, పి వారిజారాణి, త్రివేణి వంగరి, బాణాల భుజంగరెడ్డి, డాక్టర్ డి విజయకుమారి, డాక్టర్ లచ్చయ్య, డాక్టర్ భగ్గునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట..

పటాన్‌చెరు టౌన్: సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు.నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి బురిడీ వేసి భారీగా నగదు కాజేశారు. పటాన్‌చెరు పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు మండలం ఇంద్రేశంకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి గత ఏడాది డిసెంబర్ 23వ తేదీన ట్రేడింగ్‌కు సంబంధించిన మెసేజ్ వచ్చింది.దీంతో ఆ ఉద్యోగిని లింక్ ఓపెన్ చేసి తన వివరాలను నమోదు చేశారు.దీంతో అపరిచిత ట్రేడింగ్ నిర్వాహకులు ఐడిని క్రియేట్ చేసి ఇచ్చారు. ఆమె నగదును ఆన్‌లైన్‌లో ఇన్వెస్ట్ చేయిస్తూ వచ్చారు. పెట్టిన పెట్టుబడి, లాభాలను చూపిస్తూ వచ్చారు. మొత్తం రూ. 8 లక్షల 87 వేలు ఇన్వెస్ట్ చేశారు. తాను పెట్టిన నగదు, యాప్‌లో చూపిస్తున్న లాభాలను ఇవ్వమని ఉద్యోగిని అడగగా అపరిచిత వ్యక్తి స్పందించలేదు.దీంతో తాను మోసపోయినట్టు గుర్తించి ముందుగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి,అనంతరం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లికి వెళ్లొచ్చే సరికి..

పటాన్‌చెరు టౌన్: బంధువుల పెళ్లికి వెళ్లి వచ్చేలోపే ఇంట్లో చోరీ జరిగింది. బంగారం, వెండి, నగదు చోరీకి గురైన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది .బాధితులు నర్సింలు తెలిపిన వివరాల ప్రకారం... పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామానికి చెందిన నర్సింలు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం నారాయణఖేడ్ పరిధిలోని వట్‌పల్లిలో బంధువుల పెళ్లికి వెళ్ళాడు. తిరిగి గురువారం ఉదయం వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా బీరువాలో ఉంచిన 15 గ్రాముల బంగారం, 25 తులాల వెండి, 12 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం

- శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్
- నల్లగండ్లలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్, హాజరైన కార్యకర్తలు



శేరిలింగంపల్లి: చేవెళ్ల లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. నల్లగండ్లలో అపర్ణ సైబర్‌లో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, భారతీనగర్ డివిజన్‌ల ముఖ్య కార్యకర్తల సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు సాగుతోందన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నర్సింగరావు, పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ రఘునందన్‌రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు జంజీర్, భరత్, నాయకులు గఫూర్, పులిపాటి శ్రీనివాస్, నర్సింహగౌడ్, సురేష్‌గౌడ్, సురేందర్, ముత్యంరెడ్డి, నల్ల సంజీవరెడ్డి, కృష్ణ ముదిరాజ్, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

హఫీజ్‌పేట్: కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. హఫీజ్‌పేట్, చందానగర్, మియాపూర్ డివిజన్లలోని పార్టీ ముఖ్యకార్యకర్తలతో శేరిలింగంపల్లి ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపునకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునందన్‌రెడ్డి, ఇలియాస్ షరీఫ్, నల్ల సంజీవరెడ్డి, బిక్కృష్ణ ముదిరాజ్, తిరుపతి, దినేష్‌రాజ్, రేణుక, రాజన్,నరేందర్‌గౌడ్, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.